

# పుస్తక పరిచయం




**దాదాపు** 40 సంవత్సరాల క్రిందటే మంచి కథలు ఎన్నో రాసిన బి.పి.కరుణాకర్ గారు 1985 తర్వాత కథలు వ్రాయడం తగ్గించి మళ్ళీ ఇటీవల విరివిగా రాస్తున్నారు. అప్పటి, ఇప్పటి కథలతో తెచ్చిన ఆయన మొట్టమొదటి కథా సంపుటి ఇది. కథలకి పేరు పెట్టడంలోనె రచయిత ప్రత్యేకత తెలుస్తుంది..‘అంబాలీస్‘, ‘వెండి నీరు‘, ‘వలయం చివర్లో‘,‘నీడలేని పందిరి‘,‘మరణపు ముల్లు‘, ‘స్మశానంలో వసంతం‘ ..ఇలా. రచయిత తన గురించి పరిచయం చేసుకుంటూ ’‘జీవితాన్ని తేలికగా, ఆనందంగా, నవ్వుతూ తీసుకునే మనస్తత్వం నాది. అలా గడిపేస్తుంటాను కూడా. అందరితో మంచిగా ఉండాలనే తాపత్రయంలో ఒంటరిగా మిగిలిపోయాను..‘ అని రాసారు. రచయిత వ్యక్తిత్వమే కథల్లోనూ ప్రతిబింబిస్తూ ఉంటుంది అని ముందుమాట రాసిన ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు అన్నారు. శైలి సులభంగా, సరళంగా ఉంది. కథ మొదలు పెడితే ముందుకి వెళుతున్నట్లే తెలీదు. కథలో పాఠకుడు లీనమయ్యేలోగా ఊహించని మలుపునిస్తారు రచయిత. ఇందులో చాలా వరకూ చిన్నకథలే ఒకటి రెండు తప్ప. అన్నీ చదివాక మంచి కథలు చదివామన్న తృప్తి మిగలడమే కాక కథల్లోని పాత్రలు మనల్ని వెంటాడతాయి. రచయిత మిగిలిన కథలు కూడ పుస్తకరూపంలో వస్తే తెలుగు కథాప్రియులు ఆనందిస్తారు.

*బి. కరుణాకరప్రసాద్*

*ఫ్లాట్ నెం. డి - 304, అనూరాధా సదన్*

*అడిక్ మెట్, హైదరాబాదు - 500 044*

*ఫోన్: 040 - 2707 0244*




ఆకర్షణీయమైన ముద్రణతో, అనేక రకాల ఆరోగ్య విషయాల గురించీ, ఆయుర్వేద వైద్య విధానాల గురించీ హైదరాబాదునుంచీ సక్సెస్ రీసెర్చి ఫౌండేషన్ వారు ప్రచురిస్తున్న 'అమృతం' మాస పత్రిక కాపీలు మాకు అందాయి. కేవలం ఆయుర్వేద ఔషధాల గురించే కాకుండా శరీరంలోని అవయవాల గురించిన సమగ్ర అవగాహన కలిగించే వ్యాసాలు కూడా ఉన్నాయి. ఒక్కోనెల కొన్ని వ్యాధుల గురించిన సులభమైన వివరణా, ఆయుర్వేద వైద్య విధానంలో ఆయా వ్యాధులకు గల నివారణోపాయాలూ.. అందరికీ అర్థమయ్యే రీతిలో వివరిస్తున్నారు. ఆయుర్వేద పరంగా చిన్న చిన్న వైద్య చిట్కాలు కూడా ఉన్నాయి. ఒక ఫిక్షన్ సీరియల్, వాత్సాయన కామ సూత్రాల గురించి కథా రూపంలో వివరణలూ కూడా ఉన్నాయి. కేవలం పత్రికా నిర్వహణే కాకుండా వివిధ నగరాల్లో ఆరోగ్య ఉత్సవాలని కూడా నిర్వహిస్తున్నట్లు ఈ పత్రికలోని ప్రకటనల ద్వారా తెలుస్తోంది. అలానే ప్రతి ఆదివారం పత్రికా కార్యాలయంలో ఉచిత ఆయుర్వేద సంప్రదింపులు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. పాఠకుల అరోగ్య సమస్యలకి నిపుణలతో సలహాలు కూడా ప్రచురిస్తున్నారు. మామూలు కథలూ, సీరియల్సూ ఇచ్చే పత్రికలు కనుమరుగౌతున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ నుంచీ పాఠకులని ఆరోగ్య పరంగా విజ్ఞాన వంతుల్ని చేసే ఇలాంటి పత్రికా ప్రచురణ సర్వదా అభినందనీయం.

*19-3 వివేకానంద నగర్*

*దిల్‌సుఖ్ నగర్, హైదరాబాదు - 500 060*

*ఫోన్: 040 - 2414 1867 , 65539714*

---

ఈ శీర్షికలో తమ పుస్తక పరిచయాలు ప్రచురింపబడాలనుకునే వారు, తమ పుస్తకాలు ఒక్కొక్క కాపీని క్రింది ఎడ్రసుకి మెయిల్ చెయ్య వలసిందిగా 'కౌముది' విజ్ఞప్తి చేస్తోంది.

Editor
KOUMUDI(Web Monthly)
4251 Escudo Ct
Dublin, CA 94568,USA